నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల
వనపర్తి

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023

JOGULAMBA GADWAL
WANAPARTHY

పేజీలు : 8
PAGES





హైదరాబాద్‌లోని అసెంబ్లీలో శనివారం ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ సమక్షంలో ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మొత్తం 12 మంది హాజరయ్యారు. బీఆర్‌ఎస్ నుంచి విజయం సాధించిన గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు ప్రమాణ స్వీకారం చేశారు.



మక్తల్ బస్టాండ్‌లో హైదరాబాద్ వెళ్లే బస్సులో ఎక్కేందుకు గుమిగూడిన మహిళలు

నాగర్‌కర్నూల్‌లో గిరిజన మహిళ సంబురం

వనపర్తి డిపో బస్సులో మహాలక్ష్మి పథకం కింద మంజూరు చేసిన రూ.0 టికెట్‌ను చూపిస్తున్న మహిళలు




# మహాలక్ష్మి కటాక్షం

- కిటకిటలాడిన బస్సులు

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ జర్నీ
- రూ.0 టికెట్ జారీ చేస్తున్న కండక్టర్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన కలెక్టర్లు
- శనివారం మధ్యాహ్నం నుంచి పథకం అమలు
- దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు
- ఆరోగ్యశ్రీ పథకానికి కూడా శ్రీకారం చుట్టిన అధికారులు

లోపలి పేజీల్లో..

ఆడవాళ్లకు మహా'లక్ష్మి'కటాక్షం లభించింది. ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం శ్రీకారం చుట్టింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు ఫ్రీజర్నీ స్కీంను ప్రారంభించారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్లు కోరారు. ఆర్టీసీ బస్సులను సిబ్బంది సుందరంగా ముస్తాబు చేశారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు, విద్యార్థినులకు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించారు. దీంతో బస్సులు మహిళలతో కిటకిటలాడాయి. ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే.. కండక్టర్లు రూ.0 టికెట్ జారీ చేస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులను కూడా ఉచిత బస్సు ప్రయాణం పథకంలో చేర్చాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. కాగా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పథకానికి మంచి స్పందన లభించింది. అలాగే చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీలో భాగంగా గుర్తించిన అన్ని దవాఖానల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు కూడా శ్రీకారం చుట్టారు.

*- మహబూబ్‌నగర్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

ఉమ్మడి జిల్లాలో రెండు రోజుల కిందటి వరకు రూ.220 ఉన్న చికెన్ ధరలు అమాంతంగా పడిపోయాయి. కార్తీక మాసం ఎఫెక్ట్‌తో ధరలు తగ్గగా.. చికెన్ ప్రియులకు పండుగలా మారింది. కానీ వ్యాపారులు మాత్రం ఢీలా పడిపోయారు. ధరలు పడిపోవడంతో కోళ్ల ఫారం యజమానులు గిట్టుబాటు కాకపోయినప్పటికీ వచ్చిన కాడికి విక్రయిస్తున్నారు.

# చికెన్ ఢమాల్

- అమాంతం పడిపోయిన ధరలు
- ఉమ్మడి జిల్లాలో స్కిన్‌లెస్ రూ.160
- అమ్మకాలకు కార్తీకమాసం ఎఫెక్ట్

వివరాలు 5లో..

